ఏసీపీ కృష్ణయ్యకు సీపీ పరామర్శ

ఆరోగ్య సమస్యలతో ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానలో చికిత్స పొందుతున్న ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యను శనివారం రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్‌బాబు పరామర్శించారు. చికిత్స చేస్తున్న తీరును ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య ఆరోగ్య పరిస్థితిని ఆస్పత్రి వైద్యులను అడిగి సీపీ తెలుసుకున్నారు. ఈ క్లిష్ట పరిస్థితిలో ఏసీపీ కృష్ణయ్యతో పాటు వారి కుటుంబసభ్యులకు అండగా ఉంటామన్నారు. కృష్ణయ్య త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సీపీ సుధీర్‌బాబుతో పాటు ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్ ఏసీపీ కృష్ణయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.

–మన్సూరాబాద్, డిసెంబర్ 7:

ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలి

తిమ్మాపూరులో ఆలయ నిర్మాణానికి చెక్కును అందజేస్తున్న దాత రామ్‌వంశీ

కందుకూరు, నవంబర్ 7 : దేవాలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని మండల పరిధిలోని తిమ్మాపూరు గ్రామంలో నల్ల పోచమ్మ ఆలయం నిర్మించడానికి మాల సంఘం నాయకులు ముందుకు వచ్చారు. దీంతో రామ్ వంశీ తన వంతుగా దేవాలయం నిర్మాణానికి సహకరిస్తానని రూ. 2.50లక్షలను సాయం చేశారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ చాలా కాలంగా దేవాలయం నిర్మించడం ప్రయత్నం చేసినట్లు తెలిపారు. అమ్మ దయ వల్ల ప్రస్తుతం కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు.దాతలు ముందుకు వచ్చి దేవాలయ నిర్మాణం కోసం సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు మాల సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, డిసంబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను బాధితులకు క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సీఎం రీలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేట్ దవాఖానల కంటే దీటుగా తయారు చేసి మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేశారని తెలిపారు. పేద ప్రజలకు సీఎం రీలీఫ్ ఫండ్ వరంలాంటిదని తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన ఆమె కోరారు. ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, పార్టీ మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు కాసుల రామకృష్ణారెడ్డి, ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, డైరెక్టరు పొట్టి ఆనంద్, మాజీ డైరెక్టర్ దేవీలాల్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రవేఖర్, వైస్ చైర్మన్ గోపీరెడ్డి విజేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, ఆనేగౌని దామోదర్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, బర్కం వెంకటేశ్, సురుసాని కొండల్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలి



ఎల్వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, డిసెంబర్ 7 : ఆపదలో ఆదుకునే సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. హస్తినాపురం డివిజన్‌కు చెందిన దనమ్మ వెన్నుముక వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్సకు ఆర్థిక స్థోమత సహకరించక పోవడంతో ఎమ్మెల్యేను సంప్రదించారు. ఆయన సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆమెకు రూ.2లక్షల ఎల్వోసీ మంజూరు కాగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి ముదిరాజ్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప ఆలయాలకు శంకుపూజలు

పూజలు చేస్తున్న భక్తులు

ఉప్పల్, డిసెంబర్ 7 : హరిహర క్షేత్రం శ్రీచిలుకేశ్వర గాయత్రీ ఆంజనేయస్వామి ఆలయం పునఃనిర్మాణంలో భాగంగా శనివారం ఉప ఆలయాలకు శంకు పూజలు నిర్వహించారు. గాయత్రిదేవి, వేం కటేశ్వర స్వామి, అయ్యప్పస్వామి గర్భాలయాలకు శంకుస్థాపన చేసి శంకులను స్థాపించారు. ఈ కార్యక్రమంలో రోమాకర్‌రెడ్డి, అర్చకులు పూజారి ఉదయ్‌కుమార్‌శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, కోశాధికారి అమృత్‌రావు, ఉప కోశాధికారి ఆడెపు అంజయ్య, గోనె అంజయ్య, కావాలి నర్సింహ, శ్రీరాములు పాల్గొన్నారు.

గిరిపుత్రులంతా ఉద్యమాలకు సిద్ధం కావాలి

వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న బంజారా సంఘం నాయకులు

చంపాపేట, డిసెంబర్ 7: గిరిపుత్రులంతా తమ హక్కుల సాధన, తమ ప్రాంతాల అభివృద్ధి కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ అన్నారు. ఈ నెల 22న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించ తలపెట్టిన సేవాలాల్ బంజార సంఘం 10వ వార్షికోత్సవ మహా సభల వాల్‌పోస్టర్‌ను లింగోజిగూడ డివిజన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ గిరిపుత్రుల హక్కుల సాధన, ఆయా గూడాల, తండాల అభివృద్ధి కోసం సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమాల్లో గిరిజనులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గిరిజన తండాలను, గూడాలను ప్రత్యేక రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి, ఆయా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రతియేట రూ.5కోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే విధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు, లావాని భూములకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని, బంజారుల భాష(గోర్‌బోలి)ని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని, సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలని, పార్లమెంట్‌లో సేవాలాల్ మహారాజ్ విగ్రహం ప్రతిష్ఠించాలని, ఇండ్లులేని గిరిజనులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం సలహాదారుడు వెంకటేశ్, రాష్ట్ర అధ్యక్షుడు గాంధీ నాయక్, మహిళా అధ్యక్షురాలు సక్రీబాయి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చందునాయక్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రామ్‌లాల్ నాయక్ పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు విజయవంతం చేయాలి

ఉప్పల్, డిసెంబర్ 7: క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. ఉప్పల్ స్వరూప్‌నగర్‌లోని హోరేబు చర్చిలో ఉప్పల్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్స్ నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. గోన ఫిలిప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్, హబ్సిగూడ, రామంతాపూర్, చర్లపల్లి, ఏఎస్‌రావునగర్, మల్లాపూర్, తదితర ప్రాంతాల అధ్యక్షులు, సెక్రటరీ లు హాజరైనారు.

చట్టసభల్లో వాటా కోసం పోరాడుదాం

ఉప్పల్: చట్టసభల్లో పద్మశాలీల వాటా కోసం పోరాడుదామని అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షుడు ఈగ మల్లేశం అన్నారు. ఉప్పల్ ఈస్ట్ కళ్యాణపురి కమ్యూనిటీహాల్‌లో ఉప్పల్ నియోజకవర్గ పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం శనివారం నిర్వహించారు.



జైలు అదాలత్‌లో 70 మంది ఖైదీలకు విముక్తి

సైదాబాద్, డిసెంబర్ 7 : చంచల్‌గూడ సెంట్రల్ జైలులో జైలు అదాలత్‌ను శనివారం నిర్వహించారు. నగరంలోని వివిధ కోర్టులకు సంబంధించిన న్యాయమూర్తులు జైలు అదాలత్‌కు హాజరయ్యారు. 78 కేసులను విచారించి, 70 మంది అండర్ ట్రయల్ ఖైదీలకు కేసుల నుంచి విముక్తి కల్పించారు. నాంపల్లి సీఎంఎం కోర్టు న్యాయమూర్తి అజేశ్‌కుమార్, మొదటి ఏసీసీఎం కోర్టు న్యాయమూర్తి రాజేందర్, రెండో ఏసీఎంఎం కోర్టు న్యాయమూర్తి ఆశారాణి, మూడో ఏసీఎంఎం కోర్టు నాయమూర్తి కుమారస్వామి, నాలుగో సీఎంఎం కోర్టు న్యాయమూర్తి స్వర్ణలత అలకుంట్ల, అబ్దుల్ జావేద్ పాషా ఏడో ఏసీఎంఎం కోర్టు, ఎనిమిదోవ ఏసీఎంఎం కోర్టు న్యాయమూర్తి కవిత కర్నాటి, తొమ్మిదొవ ఏసీఎంఎం కోర్టు న్యాయమూర్తి నిర్మల, పదో ఏసీఎంఎం కోర్టు న్యాయమూర్తి ప్రశాంతి, 14వ ఏసీసీఎం కోర్టు న్యాయమూర్తి సౌమ్య, 16వ ఏసీసీఎం కోర్టు న్యాయమూర్తి ప్రభాకర్, 17 ఏసీఎంఎం కోర్టు భారతి, 22వ ఏసీఎంఎం కోర్టు న్యాయమూర్తి సంకేత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు 78 కేసులను విచారణ చేసి 70 మంది అండర్ ట్రయల్ ఖైదీల కేసులను జైలు అదాలత్ ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ జైలు ఆవరణలోనే జైలు అదాలత్‌ను ఏర్పాటు చేసి, అనేక న్యాయ స్థానాలకు చెందిన న్యాయమూర్తులందరూ ఖైదీల వద్దకు విచ్చేసి వారి కేసుల పరిష్కారానికి మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధులు ఖైదీల విడుదలకు ఎంతోగాను కృషి చేశారన్నారు. అనేకమంది ఖైదీలు తమ కేసులను నేరుగా న్యాయమూర్తులకు విన్నవించుకొని, రాజీ, పరస్పర అవగాహన రావటానికి కేసు పరిష్కారానికి ఎంతోగాను దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో జైల్ డిప్యూటీ సూపరింటెండెంట్ దేవ్ల, జైలర్లు దేవ్ సింగ్, జెలేందర్, అచ్చయ్య, తిరుమల్ రెడ్డి, మధు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కీలు గుర్రం పుస్తకావిష్కరణ

కీలు గుర్రం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, డిసెంబర్ 7 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో దక్కన్ సాహిత్య సభ ఆధ్వర్యంలో డా.ఎన్.గోపీ రచించిన బాల గేయాలు(రచనా కాలం1965-66) 'కీలుగుర్రం' పుస్తకావిష్కరణ సభ శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. వక్తలుగా బాల సాహితీవేత్త, బాలబాట, పిల్లల పత్రిక సంపాదకులు విశాఖపట్నం కొల్లూరు స్వరాజ్యం వెంకటరమణమ్మ, విశిష్ట అతిథులుగా డా.భూపాల్, కవి విమర్శకులు డా.ఎస్ రఘు, సభా అధ్యక్షుడుగా డా.పత్తిపాక మోహన్, చొక్కాపు వెంకటరమణ విచ్చేసి కీలు గుర్రం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు, రచయితలు, బాలసాహిత్యవేత్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటి.. సంరక్షించాలి

మణికొండ, డిసెంబర్ 7 : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కౌన్సిలర్ పద్మరావు అన్నారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి.ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రావు, అఖిల్ షైక్, ఆరిఫ్, మొహమ్మద్, సందీప్ రాజారెడ్డి, జస్వంత్, శేషు, విశ్వనాథ్, జగదీశ్, సుజాత, రూపా, విజయలక్ష్మి, రాధికా, లావణ్య, శ్యామల, స్వప్న, మహమూదు నిసా బేగం, సబీరా బేగం పాల్గొన్నారు.

శ్రీరమణ చౌరస్తా నుంచి వాహనాలకు అనుమతి

వాహనాల రాకపోకలకు అనుమతి ఇచ్చిన సందర్భంగా స్థానికులతో కార్పొరేటర్ పద్మారెడ్డి

- 4 సంవత్సరాల నిరీక్షణకు మోక్షం
- హర్షం వ్యక్త చేసిన వాహనదారులు

అంబర్‌పేట, డిసెంబర్ 7: అంబర్‌పేట ఛే నంబర్ చౌరస్తాలో నిర్మితమవుతున్న ఫ్లైఓవర్ కారణంగా నిలిచిపోయిన వాహనాల రాకపోకలు శనివారం మళ్లీ మొదలయ్యాయి. అయితే కేవలం ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలకు మాత్రమే అనుమతిచ్చారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ రహదారిని బంద్ చేయడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవలనే ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తైంది. తుది మెరుగులు దిద్దుతున్నారు. ఫ్లైఓవర్ కింద నుంచి వాహనాలు వెళ్లేందుకు రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డును నిర్మించి కూడా నాలుగు నెలలు అయింది. కానీ వాహనాలకు అనుమతి ఇవ్వలేదు. దీంతో ద్విచక్ర వాహనదారులు గల్లీల్లో నుంచి వెళ్తుండడంతో ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ అవుతున్నది. దీన్ని దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబోలు నర్సింహారెడ్డి ఈ విషయాన్ని ట్రాఫిక్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంతోష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబు వాహనాలను అనుమతిస్తే ఎలాంటి ఇబ్బందులు రావొచ్చనే విషయాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పెద్ద వాహనాలు కాకుండా ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలకు అనుమతించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం నుంచి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబు, ఎస్సై గోపీకిషన్‌రెడ్డిలు లైట్ వెహికిల్స్‌కు అనుమతిచ్చారు. ఈ సందర్భంగా బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నర్సింహారెడ్డి, శ్రీరాములు ముదిరాజ్, కాలేరు మణికాంత్, కె.మధుసూదన్‌రెడ్డి, ఎ.అనిల్, కె.రామారావుయాదవ్, కె.లింగారావు, సీపీఎం నాయకుడు ఎం.మహేందర్ తదితరులు ఛే నెంబర్ చౌరస్తాకు చేరుకొని వాహనాల రాకపోకలకు అనుమతి ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. నాలుగేళ్లుగా నరకం అనుభవిస్తున్న వాహనదారులు ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. అయితే వాహనాల అనుమతితో ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. వాహనదారులు కూడా పోలీసులకు సహకరించాలన్నారు.

శ్రీరమణ చౌరస్తా నుంచి మొదలైన వాహనాల రాకపోకలు

దివ్యాంగుల అభివృద్ధికి కృషి

దివ్యాంగులు సమాజంలో అగ్రభాగాన ఉండేలా అన్నివిధాల కృషి చేస్తున్నామని దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు ఆత్మ స్థైర్యం కోల్పోకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు రావాలని ఆమె సూచించారు. ది వ్యాంగుల్ని తిరస్కరించే సమాజమే స్వీకరించేలా ఎదగాలన్నారు. ప్రజాపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా వారితో గడపటం చాలా సంతోషంగా ఉందన్నారు. శనివారం సాయంత్రం మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సంక్షేమ భవన్ ఆవరణలోని బధిర విద్యార్థుల ఆశ్రమ పాఠశాలలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, వికలాంగుల సంక్షేమశాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజలతో కలిసి మంత్రి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

–మలక్‌పేట, డిసెంబర్ 7

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మణికొండ, డిసెంబర్ 7 : ఆరోగ్యంపై అందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని మణికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ కస్తూరి నరేందర్ సూచించారు. శ్రీరామ్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, చరణ్ గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ కస్తూరి నరేందర్ విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. 500 మందికి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జి.వి.ఎస్.రావుస్, డాక్టర్ శ్రీనివాస భోగా, డాక్టర్ ఉమాలశ్రీరామ్, డాక్టర్ శ్రీకాంత్, కాలనీ ప్రెసిడెంట్ మనోహర్, సెక్రటరీ ప్రవీణ్, కాంతారావు, బాపూజీ, సీతారామదాసు, శివరాంరెడ్డి, భరత్, డాక్టర్ పి.అవినాశ్, శివరామకృష్ణ, డాక్టర్ ప్రభావతి పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న చైర్‌పర్సన్ కస్తూరి నరేందర్

శ్రీకృష్ణ మందిరం ట్రస్టు బోర్డు సభ్యుల తీరుపై నిరసన



సంతకాల సేకరణ చేస్తున్న అయ్యప్పస్వాములు

అంబర్‌పేట, డిసెంబర్ 7 : గురువాయూ ర్ శ్రీకృష్ణ మందిరం ట్రస్టు బోర్డు సభ్యులు వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ అయ్యప్పస్వాములు శనివారం మందిర్ దగ్గర నిరసన చేపట్టారు. పెద్దసంఖ్యలో అయ్యప్పస్వాము లు వచ్చేసీ ట్రస్టు బోర్డు తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. గురుస్వాములు మాట్లాడుతూ.. ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ట్రస్టు బోర్డు విఫలమైందని, అయ్య ప్ప దీక్షల సందర్భంగా ఆలయంలో పడి వెలిగించే విషయంలో సైతం ట్రస్టు బోరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. అయ్య ప్ప పడిపూజకు ట్రస్ట్ రూ.6,500 వసూలు చేస్తుందని, పడిపూజ బుక్ కానిచో ట్రస్టు వాళ్లే పూజను నిర్వహించాల్సి ఉండగా అలా చేయ డం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటిని నిరసిస్తూ సంతకాల సేకరణ కూడా చేపట్టారు. శ్రీకృష్ణ మందిరం ట్రస్టు నిర్లక్ష్య వైఖరిపై సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. గురుస్వాములు సతీశ్‌ముదిరాజ్, అంబటి గిరిరాజు, తిరుపతి గు ప్తా, మురుగన్, లక్ష్మణ్ గౌడ్, శేఖర్‌రెడ్డి, వన్నడి రమేశ్, శివకుమార్‌గుప్తా పాల్గొన్నారు.

సాటి వారిని ఆదుకోవడం అభినందనీయం

ఉద్యోగులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న జీఎం సుభాని

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 7. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న పొరుగు సేవల విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి సింగరేణి భవన్ ఉద్యోగులు ఆర్థిక సహాయం చేసి మనవతా దృక్పథాన్ని చాటుకున్నారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పుష్ప కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం, అలాగే పొరుగు సేవల విభాగంలో పనిచేస్తున్న హబీబ్ అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడంతో ఆయనకు రూ. 25వేల ఆర్థిక సాయం జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్) సుభానీ సింగరేణి భవన్‌లో శనివారం అందజేశారు. కష్టాల్లో ఉన్న సహచరులను ఆదుకునేందుకు సింగరేణి భవన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ విడుదల

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 7 : గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్‌ను శనివారం ఎన్నికల సంఘం విడుదల చేసినట్లు ఎంపీడీవో మున్నీ తెలిపారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్‌ను విడుదల చేశారు.

VEDIKA A/C MINI CONFERENCE HALL
Birthday Parties, Kitty Parties, Get together Party, Oni Functions, Marriage Days, Ceremonys, &Private Room Type Also Use. Shashti Purthies, Conference - Meeting, Mehndi Functions, Near & Dear Partys, Projector Also Available for All Small Functions, for Below 100 Members,
Address. Vidya Bharati School line, Meerpet Road, Nandi Hills. Near BN Reddy, Hyderabad.
CONTACT FOR BOOKINGS
Ph: 801 976 8040